పక్క వాళ్ళను గురించి తెలుసుకోవడమంటే ప్రతివాళ్ళకూ ఆసక్తి. ఈ విషయంలో యే ఊరి వర్తమాన మయినా యింతేనేమో ?

# మావూరి వర్తమానం

శ్రీరం పరిమి

## భూతకాలం :

"ఆడది తిరిగి చెడింది, మొగాడు తిరక్క చెడ్డాడు" అనుకునే రోజులు మా వూర్లో పోయి చాలా రోజులయింది.

## మా వూరు :

మా వూరి జనాభా వెయ్యి. ఎలిమెంటరీ స్కూలు, పంచాయితీ రచ్చబండ, సంచార (మొబయిల్) గ్రంథాలయం, మూడుమైళ్ళ దూరంలో ఆర్టీసి బస్సు మా వూరి ప్రత్యేకతలు, అసాధారణ ప్రత్యేకతలేవీ లేని అతి సాధారణమైన పల్లెటూరు మా వూరు,




## ఆ రోజు :

ఆ రోజు మామూలుకన్నా త్వరగా తెల్లారింది మా వూర్లో. ఆడాళ్ళకు హడావిడిగా తెల్లారితే, మొగాళ్ళకు ముభావంగా—అంటే త్వరగా తెల్లారింది. అమ్మలక్కలు కల్లాపికి అరగంట, పాలచెంబు యివ్వడానికి ఓ గంట, అవసరంలేని కప్పుడు పంచదారకో గంట సునాయాసంగా ఖర్చు చేయడం మా వూర్లో యెప్పుడో యిలాంటి రోజుగాని జరగదు. ఆడంగుల మాటల్లో సత్యం మేష్టారు. శకుంతల. సీతారత్నాలు ఓ వరుస లేకుండా అదే పనిగా దొర్లడం. ఆ రోజు ప్రత్యేకతకు ఆ ముగ్గురే కారణం అనడానికి రుజువు.




## సత్యం మేష్టారు :

సత్యం మేష్టారి పేరు సత్యనారాయణ. బెత్తం చేతబట్టని సత్యం మేష్టారంటే మా వూరి పిల్లలకు బోలెడిష్టం. మాట సహాయంతో పాటు చేతి కలం సహాయం చేయడానికి అందరికీ అందుబాటులో వున్నట్లుండే సత్యం మేష్టారంటే మా వూరి పెద్దలకు కూడా యిష్టమే. సత్యం మేష్టారు మా వూరికి వచ్చి నాలుగేళ్ళు నిండి. పెళ్ళి చేసుకుని రెండేళ్ళు నిండబోతున్నాయి.

## శకుంతల :

శకుంతల సత్యం మేష్టారి భార్య. సత్యం మేష్టార్ని ముక్కుకి అందంగా తగిలించుకుని శకుంతల చేసే సాయంకాలం షికార్లు మా వూరి ఆడ జనాభాలో కొందరికి ముచ్చటగా. కొందరికి అసూయగా. మరికొందరికి కిరస్తానీ పోకిళ్ళుగా, ఇంకా రకరకాలుగా కన్పించేవి. దాచుకోలేని తత్వమేమో, షికార్లు శకుంతల గర్వాన్ని పారబోసుకుంటున్నట్లు కనబడేవి. సత్యం మేష్టారికి శకుంతల జోడి కాదన్న వినికిడి. శకుంతల గర్వాన్ని యెక్కువ చేయడం నిజం !



## సీతారత్నం :

మా వూరి కాపు రామయ్య యిల్లాలు సీతారత్నం. ఆడవాళ్ళు సీతారత్నాన్ని చూసి ఈర్ష్య పడటానికి బయటకు చెప్పే కారణా లున్నాయి. బయటకు చెప్పని కారణాలూ వున్నాయి.

చెప్పే కారణాలు —

1. చెప్పినట్లుండే రత్నాల్లాంటి ముగ్గురు పిల్లలు.
2. ఇప్పటికీ గారం చేసే భర్త
3 అత్తలేని విశాలమైన లోగిలి.

చెప్పని కారణాలు —

1 ఇంకా సడలని బిగువుతనం.
2. 24 గంటల నీటుదనం.
3 అందమైన మాటకారితనం.
4. విసుగు పుట్టించని చలాకీతనం వగైరాలు.

## ఆ రోజు (తరువాయి)

రామయ్య, సత్యం మేష్టారిళ్ళలో నిండిన నిశ్శబ్దానికి, వాళ్ళ యిళ్ళకు దూరం వెళ్ళినకొద్దీ పెరుగుతున్న రణగొణ ధ్వనులకు సంబంధం వుందన్న నిజం మా వూరికి అబద్ధంలా అతికిపోయింది. ఇరుగు పొరుగు గుసగుసలకు కొంచెం దూరంగా వెళితే రణగొణలను మాటలుగా అర్థం చేసుకునే స్థలాలు విషయం తెలుసుకోవడానికి సరిపడనే వున్నాయి.

వెంకయ్య గారింట్లో —

"నా న్నిసి వాపుగాను. వూరంతా మేలుకున్నా నాకు మెలకువ వచ్చిందికాదు. అసలేం జరిగిందో చెప్పవే సామ్రాజ్యం."

"ఏముంది పిన్నీ చెప్పడానికి సత్తెం పంతులు, సీతాలు స్కూలు గదిలో వున్నప్పుడు గడియ పెట్టి, వూళ్ళో సగంమందిని అక్కడ చేర్చిన తర్వాతగాని తలుపు తీసిందికాదు అతగాడి పెళ్ళాం. అదీ జరిగింది ఎంత గోల చేసిందని ఎంతగోల? ఆ శకుంతలమ్మ అలాటి శోకాలు పెట్టగలదని. నే వినకపోతే నమ్మిండే దాన్నికాదు పిన్నీ వాళ్ళిద్దరి తంతు ఎన్నాళ్ళుగా తెలిసి ఎంత అక్కసు పెట్టుకుందో, ఆవిడ పెట్టిన శాపనార్థాలు సగానికి సగం నిజమైనా, ఈ వూరు స్మశానమై వుండేదే.... సీతాలు రంకుతనం బయటపడటం కాదుగానీ, ఆ సికార్ల రాణి...."

"దాని తప్పేముందే. ఎంత కడుపుమంటకపోతే అలా బజారున పడుతుంది"

"...................."

చెరువుకు దారిలో —

"రంకు, బొంకు దాగవని వూరికే అన్నారా?"

"సీతారత్తం మాటేనా? ఎన్నాళ్ళ నుండి జరుగుతుందో ఏమో ఈ భాగోతం"

"...................."

"ముంగిలా వుంటాడుగానీ అతగాడికి మాత్రం వుండొద్దూ యింగితం."

"అతనికేం పోయె. అందమైన ఆడది వస్తానంటే వద్దనే రాముళ్ళెందరున్నారేమిటి? ఈ వూళ్ళోనూ, మరెక్కడయినానూ"

"...................."

"ఏం చేసినా సీతాలుకే చెల్లిందొదినా, అదే మరొకరు మరొకరయితే...."

స్కూలుకెళ్ళే దారిలో—

"....అన్నయా అన్నయా నేను వసారాలోకి వచ్చేటప్పటికి శకుంతలక్క, మాష్టారు గురించి మాట్లాడుకుంటూ ఆపేశారు పిన్నీవాళ్ళు. అసలేం జరిగిందో వివరంగా చెప్పవా?"

"వివరంగా చెప్పాల్సిన విషయాలేమీ కాదులే, చెప్పుకోవడానికి వాళ్ళకు లేకపోతే పోయింది. నీ కన్నా లేదూ బుద్ధి వివరాలడగటానికి."



ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

# 1980 సిద్ధార్థి సంక్రాంతి కథల పోటీ

## రూ. 3000/- బహుమతులు

సిద్ధార్థి 1980 సంక్రాంతి సందర్భంగా, ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక కథల పోటీ నిర్వహిస్తోందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. రచయితలూ, రచయిత్రులూ సంక్రాంతి కథల పోటీలో పాల్గొని మాతో సహకరించవలసిందిగా కోరుతున్నాము.

మొదటి బహుమతి రు. 1,500/-

రెండవ బహుమతి రు. 1,000/-

మూడవ బహుమతి రు. 500/-

*కథల పోటీలో పాల్గొనువారు పాటించవలసిన నిబంధనలు :*

1. కథ, తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి. అనువాదాలు, అనుసరణలు స్వీకరింపబడవు.
2. 10, 12 అర ఠావులకు మించిన పెద్ద కథలు స్వీకరింపబడవు.
3. కథ తమ స్వీయ రచన అనీ, అముద్రితమనీ, వ్రాతపూర్వకమైన హామీతో సంతకం చేసి కథతోపాటు పంపాలి.
4. కలం పేరు కాక, అసలు పేరు, పూర్తి చిరునామా యివ్వాలి.
5. పోటీకి పంపిన కథలు తిప్పి పంపబడవు. స్టాంపులు అంటించిన కవర్లు కథతోపాటు పంపనవసరంలేదు
6. "ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, 1980 సిద్ధార్థి సంక్రాంతి కథల పోటీకి" అని కవరు మీద స్పష్టంగా వ్రాయాలి. పోటీలో బహుమతికి యోగ్యమైనవిగా ఎన్నుకునే విషయంలో ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంపాదకవర్గం నిర్ణయమే తుది తీర్పు. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
7. బహుమతి పొందిన కథలూ, వాటి వివరాలు సంక్రాంతి సంచికలో ప్రకటిస్తాము. బహుమతికి ఎన్నుకున్న కథలేగాక, ప్రచురణకు యోగ్యమైనవని భావించిన కథలు కూడా ఎన్నుకుని వీలువెంబడిని ప్రచురిస్తాము.

కథలు చేరవలసిన ఆఖరు తేదీ : 30, నవంబర్ 1979.

ఎడిటర్,

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,

పోస్టు బాక్సు నెం. *712.*

విజయవాడ–520 010 కి పంపాలి.

—*ఎడిటర్.*


రచ్చబండ మీద—

"ఆ పిల్లల్నేం చేస్తాడో రామయ్య మళ్ళా పెళ్ళనుకునే వయసన్నా కాదు"

"అప్పుడే పెళ్ళాన్ని వదిలేసినట్లు మాట్లాడుతున్నావు సీతాలు రామయ్యకు ఆరో ప్రాణం అన్న సంగతి మర్చిపోకు"

"వాడికింకో దారేమున్నా వదిలిందా అది. వాడూ మొగాడేగా"

"............"

"అలా నెత్తికెక్కించుకోబట్టే అదలా తయారైంది. ఎక్కడుండాలో అక్కడుంచినట్లయితే బాగానే వుండేది"

## ఆ రోజు తరువాతి రోజులు:

### రెండో రోజు—

ఎలక్షన్ల ఫలితాలకోసం ఎదురుచూస్తున్న రాజకీయ నాయకుల్లా, పరీక్ష ఫలితాల కోసం పడిగాపులు కాస్తున్న విద్యార్థుల్లా, మా వూరి జనం సత్యం మేష్టారింటివైపు ఒకసారి చూస్తే, రామయ్యింటివైపు పది సార్లు చూశారు.

### మూడో రోజు—

మార్పులేని రెండు రోజులు గడవటం గగనమైపోయింది మా వూరి జనానికి. ఇంకా నాలుగేళ్ళైనా మిగలని రాజయ్యతాత కూడా, రోజులో 18 గంటలే వుండాలన్న మార్పుకి ఎగిరి గంతేసేవాడు. నిన్నలో బ్రతుకుతున్నట్లు ప్రాణం లేకుండా, రేపు యిస్తున్న వూపిరితో మూడోరోజూ, నాల్గవ రోజూ గడిపారు మా వూరి జనం.

### ఐదో రోజు—

సత్యం మేష్టారి రంకుతనం. రచ్చకీడ్చిన శకుంతల లేకితనంతో చెల్లుబడి పోయినవైనం మా వూరు వూరంతా సంతోషంగా చెప్పుకుంది. శకుంతల సర్దుకుపోయే స్వభావం, సత్యం మేష్టారి సహనం వాళ్ళ సంసారం మూడు పువ్వులు తొమ్మిది కాయలుగా వుండటానికి అందరు మెచ్చుకున్న కారణాలు.

### పదో రోజు—

రామయ్య చేతగానితనం. సీతారత్నం జాణతనం ముందు మరీ కొట్టొచ్చినట్లు కనబడ్డ వైఖరి మా వూరు వూరంతా వుడికిపోతూ చెప్పుకుంది. "నేనైతేనా" అంటూ మొదలైన వాక్యాన్ని యెంత ఘాటుగా పూరిస్తే అంత గర్వంగా నవ్వడం సహజమైపోయింది. నరసింహస్వామి హిరణ్యకశిపుడితో సరదాగా కబుర్లు చెప్తున్నట్లయితే, చూసిన దేవతల మొహాలు ఎలా వుంటాయో మా వూరి జనాన్ని చూస్తే వూహించుకో నక్కర్లే.

## నుసి ఐన నిప్పు :

పది మణుగుల కట్టెను నుసి చేయాల్సిన నిప్పుంది. రాజుకోవడానికి అవసరానికి మించిన గాలీ, వ్యవధీ వున్నాయి. మండకపోతే పోయింది, కనీసం పొగైనా రాదేం అని అందరూ హైరానపడ్డారు. కొందరు మాత్రం చిందులు త్రొక్కారు. మరికొందరు గొట్టం పూదారు నిప్పు ఆరిపోతుందనే భయంతో. ఆరుతున్న నిప్పు నుసి కళ్ళలో పడి, వాళ్ళ కళ్ళు మరింతగా మండాయి.

## వర్తమానం :

ఆడది తిరిగి చెడింది, మొగాడు తిరిగినా చెడడు'' అనే రోజులు మపూరి వర్తమానం. ★




లింటాస్-PIL·CC·3-203 TL